క్లుప్తంగా

బొడ్రాయి ప్రతిష్ఠాపనకు భూమిపూజ



వెల్దండ: మండలంలోని అంతిరెడ్డిపల్లిలో ధ్వజ స్తంభం, బొడ్రాయి విగ్రహాల ప్రతిష్ఠాపనకు శుక్రవారం గ్రామపెద్దలు భూమిపూజ నిర్వహించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో బొడ్రాయి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సులోచనమ్మ, నాయకులు చంద్రారెడ్డి, నర్సిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నారాయణరెడ్డి, జగ్గారెడ్డి, భూపాల్‌రెడ్డి, తిరుపతయ్యయాదవ్, సైదులు తదితరులు ఉన్నారు.

చలో ఢిల్లీని విజయవంతం చేయాలి

వెల్దండ: ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఈ నెల 18, 19వ తేదీల్లో నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు పోలే రాజు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్‌మంతర్‌లో ధర్నా నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



వెల్దండ: మండలంలోని రాచూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు శుక్రవారం హైదరాబాదులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. గున్నెల శ్రీనివాస్, గంగాదారి రమేష్, నవీన్, సురేందర్, వెంకటయ్య, కృష్ణామాచారి, రమేష్, ప్రహ్లాద్, కృష్ణ, శ్రీశైలం, జగదీశ్వర్, భాస్కర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

17 నుంచి ధనుర్మాస పూజలు

లింగాల: మండల కేంద్రంలోని కోదండరామాలయంలో ఈ నెల 17వ తేది నుంచి జనవరి 14 వరకు ధనుర్మాస పూజలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు రామాచార్యులు, సుదర్శనాచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరువారాధన, తిరుప్పావై, పాశురంపఠనం, సామూహిక సంకీర్తనలు, ద్రవిడపారాయణం తదితర పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



తెలకపల్లి: మండలంలోని గౌరారంలో మూడు రోజుల కిందట బిరుదు శ్రీను అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు బిక్కు సాహెబ్, పలువురు నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. రాజారెడ్డి, రాములు, శ్రీను, మల్లయ్య, కురుమూర్తి, ఆంజనేయులు, షబీర్, కుర్మయ్య, చిన్న, ఉస్మాన్, అబ్దుల్ ఉస్సేన్ తదితరులు ఉన్నారు.

మాజీ సర్పంచ్ సేవలు మరువలేనివి



చారకొండ: మాజీ సర్పంచ్ నకినమోని జంగయ్య యాదవ్ సేవలు మరవలేనివని కాంగ్రెస్ నాయకులు ముస్తఫా, ఎల్క రామచంద్రి అన్నారు. శుక్రవారం మండలంలోని జూపల్లిలో జంగయ్య ద్వితీయ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళులర్పించారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా రామానుజన్ జయంతి

అచ్చంపేట రూరల్: తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్షను నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులు, డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభా పరీక్ష రాయాల్సి ఉంటుందని తెలంగాణ గణిత ఫోరం సభ్యుడు శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ జీవన్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ, నీల శ్రీధర్, అరుణ, సాయిలీల, మాధవి, మౌనిక, మంజుల, శ్రీనివాసులు, రమేష్ పాల్గొన్నారు.

లింగాల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. తెలుగు మీడియంలో వై. మహేష్(జెడ్పీహెచ్ఎస్ అంబట్‌పల్లి), టీ. కావ్య, శిరీష (కేజీబీవీ లింగాల) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలువగా ఇంగ్లిష్ మీడియంలో నిర్వహించిన పరీక్షలో సీ. నర్సింహ్మస్వామి, ఆర్. నిఖిత, యు. నవ్య(జెడ్పీహెచ్ఎస్ లింగాల) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఈ నెల 20న జిల్లా స్థాయి పోటీ పరీక్షల్లో పాల్గొంటారని హెచ్ఎం శేఖర్ తెలిపారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయుడు పి.శంకరయ్య, విష్ణు, అచ్చాలి, అలివేల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



లింగాలలో గణిత ప్రతిభా పరీక్ష ప్రశ్నపత్రాలను విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

నగదు బహుమతులు అందజేత

పెద్దకొత్తపల్లి: జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయా పాఠశాలలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో నగదు బహుమతులు అందజేశారు. ఈ నెల 20న జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి గణిత పోటీలు ఉంటాయని హెచ్ఎం ఉమాదేవి తెలిపారు. హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, గణిత ఉపాధ్యాయులు సాయిశంకర్, శివుడు, గణేష్, వెంకటస్వామి, ఆంజనేయులు, స్వాతి, శారద పాల్గొన్నారు.

విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం బలరామకృష్ణారావు, నవనీత, శ్రీనివాసులు, నర్సింహా, మోహన్‌రాజ్, ప్రవీణ్‌కుమార్, అర్జున్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పెంట్లవెల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో..



పెద్దకొత్తపల్లిలో..



అచ్చంపేటలో..

విద్యార్థినులకు వైద్య పరీక్షలు

అమ్రాబాద్: మండలంలోని జంగంరెడ్డిపల్లి గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మన్ననూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. 71 మంది విద్యార్థినులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని గంట వ్యాయామం, యోగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు సుధాకర్, రమణ, అశోక్‌ప్రసాద్ పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి



మాట్లాడుతున్న జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్

తెలకపల్లి: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 18న కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని సీఐటీయూ తెలంగాణ పబ్లిక్, ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు చింత శివకుమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో క్యాబ్, ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడంతో ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు. ప్రైవేట్ ఆటో, క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు ప్రయాణంపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శాంతయ్య, రమేష్, శివ, నాగరాజు, శ్రీను, శ్యామలయ్య పాల్గొన్నారు.

ఆటో బోల్తా ముగ్గురికి స్వల్ప గాయాలు

నాగర్‌కర్నూల్ క్రైం: ఆటో బోల్తా పడి ముగ్గురు మహిళలకు స్వల్ప గాయాలైన ఘటన మండలంలోని గుడిపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం గుడిపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు మహిళలు నాగర్‌కర్నూల్ నుంచి గ్రామానికి ఆటోలో వెళ్తున్నారు. గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న తిరుపతమ్మ, కళమ్మ, చంద్రకళకు స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం బాధితులను జనరల్ ఆస్పత్రికి తరలించారు.

డీసీఎం ఢీకొని ..



పెంట్లవెల్లి: మండల కేంద్రంలో చౌటచెరువు దగ్గర కొండూరు నుంచి బైక్‌పై వస్తున్న వడ్డె కుర్మయ్యను కొల్లాపూర్ నుంచి పెబ్బేరు వైపు వెళ్తున్న డీసీఎం శుక్రవారం ఢీకొన్నది. ఈ ప్రమాదంలో కుర్మయ్యకు గాయాలయ్యాయి. బాధితుడిని చికిత్స నిమిత్తం కొల్లాపూర్ ఆస్పత్రికి తరలించారు. ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.

పాము పిల్ల కలకలం

అచ్చంపేట రూరల్: పొడవాటి పాము పిల్ల ఓ స్కూటీలో ప్రత్యక్షమై కలకలం రేపింది. ఈ ఘటన పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో శుక్రవారం చోటుచేసుకుంది. స్కూటీ యజమాని రోడ్డు పక్కన పార్కు చేశాడు. తిరిగి వచ్చి స్కూటీపై వెళ్లడానికి ప్రయత్నం చేయగా పాము పిల్ల కన్పించడంతో ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యాడు. స్థానికులు గమనించి స్కూటీ ముందు భాగాలను విడదీయగా పక్కనే ఉన్న చెట్ల పొదల్లోకి వెళ్లింది.

మాజీ ఎమ్మెల్యేకు నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

కొల్లాపూర్: పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కటికనేని మధుసూదన్‌రావు మూడో వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చౌరస్తాలో మధుసూదన్‌రావు చిత్రపటానికి ఆయన అభిమానులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేఎల్ఐ ప్రాజెక్టు కటికనేని కృషివల్లే మంజూరైందని వివరించారు. కార్యక్రమంలో నాయకులు వురి సుధాకర్, మంగలి సంజన్న, భీంశెట్టి రాము, బిజ్జవేణు, అమ్మన్ననాయుడు, కర్ణనాయుడు, కర్నె విష్ణు తదితరులున్నారు.

26న నాయిబ్రాహ్మణ జిల్లా సంఘం ఎన్నికలు

కందనూలు: జిల్లా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఎన్నికలు ఈ నెల 26న నిర్వహిస్తునట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య, కార్యదర్శి ఆంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని రామస్వామి దేవాలయం దగ్గర నాయీ బ్రాహ్మణ సంఘ భవనంలో ఉదయం 10 గంటలకు ఎన్నికలు నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు హాజరు కావాలని కోరారు. వివరాలకు సెల్: 9492765358 నంబరును సంప్రదించాలని కోరారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

చారకొండ: మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని ఎంపీడీఓ జయసుధ అన్నారు. వాటరింగ్ డేను పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శుక్రవారం మొక్కలకు ఆమె నీరు పోశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మొక్కలకు నీటిని నిత్యం అందించాలని సూచించారు. ప్రకృతి వనంలో మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ఉపాధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులను అభినందించారు. ఉపాధి హామీ టీఏ యాదయ్య జూపల్లిలో వాటరింగ్‌డేను పరిశీలించి మొక్కల సంరక్షణపై ఆరా తీశారు. కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, తదితరులు ఉన్నారు.



జూపల్లిలో మొక్కలు నీరు పడుతున్న టీఏ యాదయ్య

అందరి సహకారంతోనే అభివృద్ధి

కొల్లాపూర్: అందరి సహకారంతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కొల్లాపూర్ ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన జూపల్లి కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి సహకారంతో మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి లభించిందని దీనికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పాలకవర్గం నిర్ణయానుసారం అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని పేర్కొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

అవకాశం ఇస్తే ఎంపీగా పోటీ చేస్తా

కల్వకుర్తిరూరల్: కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనకు అవకాశం కల్పిస్తే నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు న్యాయవాది మల్లేపల్లి జగన్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌లో మాదిగలకు ప్రత్యేక గుర్తింపు దక్కిందన్నారు. 2008 నుంచి ఇప్పటి వరకు ఎన్ని అవకాశాలు వచ్చినా పార్టీ మారకుండా పార్టీలో క్రియాశీలకంగా ఉన్నానన్నారు. గతంలో మామిడిపూడి ఫౌండేషన్ ద్వార బాలకార్మికుల నిర్మూలన కోసం కృషి చేశానని గుర్తు చేశారు. ఆదిలాబాద్ జిల్లాలోని భోద్, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, ఖానాపూర్ గ్రామాల్లో వెలుగు సీసీగా పనిచేసి పేదరిక నిర్మూలన కోసం కృషి చేశానన్నారు. సమావేశంలో నారాయణ, వెంకటేష్, తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న మల్లేపల్లి జగన్

చిత్రకారుడిని అభినందించిన కలెక్టర్



నాగర్‌కర్నూల్: కలెక్టరేట్‌లో కలెక్టర్ పి.ఉదయ్ కుమార్‌ను అచ్చంపేట వాసి ప్రముఖ చిత్రకారుడు గిద్దే కృష్ణ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పెన్సిల్‌తో గీసిన కలెక్టర్ ఛాయచిత్రాన్ని చిత్రకారుడు బహూకరించారు. ఆయన చిత్రాన్ని చూసి కలెక్టర్ సంబురపడ్డారు. ఈ సందర్భంగా చిత్రకారుడిని కలెక్టర్ సన్మానించారు. కార్యక్రమంలో డీఈఓ గోవిందరాజులు, జిల్లా సైన్స్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, అకాడమిక్ అధికారి షర్ఫుద్దీన్, చిత్రకారులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడికి సన్మానం



మన్ననూర్: శ్రీశైలం పుణ్య క్షేత్రానికి వెళ్తున్న భద్రాద్రి ఆలయ కమిటీ సభ్యులు, విశ్వహిందు పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరమణను స్థానిక నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా భద్రాచలం రామ చంద్రుడి శేష వస్త్రంతో ఆయనను సన్మానించారు. సభ్యులు వెంకటేశ్వర్లు, రాజు, సుధాకర్, అశోక్, మురళి పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు



కల్వకుర్తి టౌన్: పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో నిర్మించిన వైఆర్ఆర్ కాంప్లెక్స్ పూర్తిగా అక్రమ నిర్మాణమని మున్సిపల్ కౌన్సిలర్లు కమిషనర్ ఆశ్రిత్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి వైఆర్ఆర్ కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించిన వివరాలను అందజేశారు. సమగ్ర విచారణ నిర్వహించి యజమానిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కౌన్సిలర్లు లక్ష్మి, హుమ్లి, శ్రీను, ఎజాస్, చందన, కో–ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

మినుము సాగుపై రైతన్న ఆసక్తి



పెద్ద కొత్తపల్లిలో రైతు సాగు చేసిన మినుము పంట

పెద్దకొత్తపల్లి: యాసంగిలో రైతులు మినుము పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేశారు. వేరుశనగ పంటను సాగు చేసే రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడిని పొందవచ్చని భావించి రైతులు మినుము సాగుపై ఆసక్తి చూపుతున్నారు. 120 రోజుల్లో పంట చేతికి అందనుండటంతో రైతులు రెండేళ్ల నుంచి మినుము సాగును అధికంగా చేస్తున్నారు. గతేడాది రైతులు మినుము పంటను 5300 ఎకరాల్లో సాగు చేయగా ఈ ఏడాది 8832 ఎకరాల్లో మినుము పంటను సాగు చేశారు. ఇప్పటికే కొందరు నూర్పిళ్లు చేపట్టారు. అధిక దిగుబడి రావడంతో రైతులు సంతక్షసం వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు



బల్మూర్‌లోని సంత బజార్‌లో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్



వీరంరాజ్‌పల్లిలో..

బల్మూర్: మండల కేంద్రంలోని బల్మూర్ సంత బజారు, కొండనాగుల ప్రధాన రహదారి పక్కన, వీరంరాజ్‌పల్లిలో ఇళ్ల మధ్యన విద్యుత్ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుచేశారు. కంచెలు ఏర్పాటు చేయకుండా వదిలేశారు. కేవలం రెండు ఫీట్ల ఎత్తులోనే ట్రాన్స్‌ఫార్మర్లను జనసంచార ప్రదేశాలు, ఇళ్ల మధ్య ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందోనని భయాందోళనకు గురవుతున్నారు. చేతికందే ఎత్తులో ఉండటంతో చిన్నారులను బయటకు పంపించేందుకు తల్లిదండ్రులు వెనకడుగు వేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

పాన్‌గల్: మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యతగా అందించాలని ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కిష్టాపూర్‌తండా, రేమద్దుల ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారి విద్యా సామర్థ్యాలను పెంచాలన్నారు. ఆయా పాఠశాలల హెచ్ఎంలు ప్రతి నిత్యం మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించాలన్నారు.

నిరుపయోగంగా రైతువేదికలు



తాడూరు: రైతులకు అధునాతన వ్యవసాయ సమాచారాన్ని అందించేందుకు ఆయా గ్రామాల్లో క్లస్టర్ల వారిగా నిర్మించిన రైతువేదికలు నిరుపయోగంగా మారాయి. గ్రామాలకు దూరంగా రైతు వేదికలు నిర్మించడంతో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొన్నిచోట్ల అసంపూర్తిగా రైతువేదికలు నిర్మించి వదిలేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా పనులు కావడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అసంపూర్తిగా ఉన్న రైతు వేదికలను పూర్తి చేయాలని ఆయా గ్రామాల రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వ్యవసాయ పరికరాలు పంపిణీ



అమ్రాబాద్: మండలంలోని జంగంరెడ్డిపల్లి, సార్లపల్లి, పదర మండలం పెట్రాల్‌చేన్‌పెంట, మద్దిమడుగు గ్రామాల చెంచు కుటుంబాలకు కోనేరు సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు. 20 పారలు, 30 గడ్డపారలు, 50 గంపలు, 5 గన్ పంపులు, 10 డ్రమ్ములు, 20 టార్పాలిన్లు అందజేశారు. చెంచుల జీవనోపాధి మెరుగు పరిచేందుకు వ్యవసాయ పనిముట్లు అందజేసినట్లు సంస్థ కోఆర్డినేటర్ సురేష్‌గౌడ్ తెలిపారు.

నేటి నుంచి విగ్రహాల ప్రతిష్ఠాపన ఉత్సవాలు

లింగాల: మండలంలోని అంబట్‌పల్లి శివాలయంలో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు నూతనంగా నిర్మించిన శివాలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారంలో ప్రకటనలో పేర్కొన్నారు. శివశ్రీ శ్రీశైల సారంగధర మఠం కోటీశ్వర స్వామి, బ్రహ్మశ్రీ మఠం శశిభూషణ సిద్ధాంతి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య 16న గోపూజ, గణపతిపూజ, పుణ్యాహవాచనం, 17న హోమాలు నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. 18న యంత్రస్థాపన, గణపతి, శివగంగ, పార్వతీ, నందీశ్వర, వీరభద్ర, కుమారస్వామి, నాగదేవత, శిఖర కలశ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఉంటుందని వివరించారు.



విగ్రహమూర్తులు



శివాలయాన్ని ముస్తాబు చేస్తున్న భక్తులు